## సర్వజిత్ సిలికానాంధ్ర..!




లివర్మోర్, మార్చ్ 26:తెలుగు పిల్లలు దేవగురువు బృహస్పతి వద్ద కలసికట్టుగా చేసిన అక్షరాభ్యాసం... ముద్దులొలికే చిట్టి పాపల మనసు మురిపించిన పాటలు... అక్షరాల విన్యాసాలతో కవులు ఆవిష్కరించిన రసరమ్యభావ చిత్రాలు... గాన గంధర్వులు గజల్ బాణిలో మనసు మైమరపింపజేసిన గానసుధారసపానం... ఉగాది పచ్చడి, పంచాంగ శ్రవణం, అణువణువునా తెలుగుదనం నిండిన ఆహార్యం...

ఇవన్నీ కలగలసిన తెలుగు సాంప్రదాయ సప్తవర్ణ చాపం ఆధునిక సాంకేతికతకు పుట్టినిల్లయిన సిలికాన్ వేలీలో సరికొత్త హంగులతో సుసంపన్నమయింది. వీటికి తోడుగా కార్యక్రమం అసాంతమూ ఆస్వాదించిన ప్రేక్షకులతో ఆవరణ కిక్కిరిసిపోతే, శ్రమ శిక్షణ, తపన మూర్తీభవించిన కార్యకర్తలే అందరికీ వండి, వడ్డిస్తే... ఈ షడ్రసోపేతమైన అనుభూతే సిలికానాంధ్ర ఈ సర్వజిత్ ఉగాది పురస్కరించుకుని చేసుకున్న ఉత్సవం.

Pages: 1 -2- -3- -4- -5-